క్లుప్తంగా

నేత్రపర్వంగా నృత్యాలు



విజయవాడ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాటక అకాడమీ, విజయవాడ ఉత్సవ మహోత్సవ్ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు సంప్రదాయ విలువలను చాటుతున్నాయి. శుక్రవారం నాటి కార్యక్రమంలో గన్నవరానికి చెందిన నటరాజ డ్యాన్స్ విద్యార్థినులు ప్రదర్శించిన అంశాలు నేత్ర పర్వంగా సాగాయి. పలు సంప్రదాయ కీర్తనలకు నృత్యాలను అభినయించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ నృత్య సంగీత కళాశాల విద్యార్థినులు త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి దీక్షితార్ అన్నమయ్య కీర్తనలు ఆలాపించారు. నాట్యాచార్యుడు సప్పా శివకుమార్ బృంద సభ్యులు గణపతి కౌత్వంతో ప్రారంభించి తాళ్ళపాక అన్నమాచార్యుల కీర్తనలక నృత్యాలను అభినయించారు. కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్‌వారి తరమెల్లిపోతున్నదో సాంఘిక నాటికను ప్రదర్శించారు.

సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు షిరిడీ సాయిబాబా మందిరంలో 107వ పుణ్యతిథి మహోత్సవాలు శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. మందిర గౌరవాధ్యక్షులు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి దంపతులు వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ సాయినాథ, దత్తాత్రేయ హోమం నిర్వహించారు. బాలాపూజ, సుహాసినీ పూజ జరిగింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం లలితా సహస్రనామ పారాయణం, లక్ష్మీసహస్రనామ పారాయణం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబా వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మందిర అధ్యక్షులు పొన్నలూరి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కుంచనపల్లి రవిశంకర్, కోశాధికారి మందలపర్తి సత్యశ్రీహరి, ఆలయకమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

వేములకు తెలుగు మాధురి పురస్కారం



విజయవాడ కల్చరల్: తెలుగు భాషా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ఆశీష్ స్టూడియోలో శుక్రవారం జాతీయ కవి సమ్మేళనం, వివిధ రంగాల్లోని ప్రముఖులకు తెలుగు మాధురీ పురస్కారాలను ప్రదానం చేసింది. సాహితీవేత్త యూవీ రత్నం మాట్లాడుతూ కవులు భాషా వికాసానికి కృషి చేయాలని సూచించారు. పురస్కార గ్రహీత వేముల హజరత్తయ్య గుప్తా గురించి మాట్లాడుతూ ఆయన అనేక మంది పేద కళాకారులకు సేవలను అందించారని చెప్పారు. సాహితీవేత్త రంగారెడ్డి, తెలుగు భాషా కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి, డాక్టర్ ధనాసి ఉషారాణి పాల్గొన్నారు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కవులు స్వీయ కవితా గానం చేశారు.వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కవులకు పురస్కారాలను అందజేశారు.

ఎస్సీ జాబితాలోనే కొనసాగించాలని ధర్నా

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో బేడ (బుడగ) జంగం కులాన్ని ఎస్సీ జాబితాలోనే కొనసాగించాలని బేడ (బుడగ) జంగం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేడ బుడగ జంగం కులానికి ఆన్‌లైన్‌లో కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్‌లో సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కులం రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ జాబితాలోనే కొనసాగుతూ వచ్చిందన్నారు. కొన్నేళ్లుగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బేడ (బుడగ) జంగం ఎస్సీ జాబితాలో లేదని, నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఎస్సీ రిజర్వేషన్‌లోకి వచ్చి రిజర్వేషన్లు ఫలాలు అనుభవిస్తున్నారన్న అభియోగాలతో కుల ధ్రువీకరణ పత్రాల జారీ నిలిపివేసిందన్నారు. రాజ్యాంగబద్ధంగా అర్హత కలిగి ఉన్నప్పటికీ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ నిలిపివేయడంతో తమ కులానికి అన్యాయం జరిగిందన్నారు.

కరాటేతో శారీరక, మానసిక ధృడత్వం

పాయకాపురం(విజయవాడరూరల్): విద్యార్థులు చదువుతో పాటు కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం సాధిస్తారని పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ జె. సంధ్య మాధురి అన్నారు. శాంతినగర్‌లో క్యోకు కరాటే అకాడమీ ఆధర్యంలో ట్రెనింగ్ క్యాప్ అండ్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ సంధ్య మాధురి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులు మున్ముందు జరిగే కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

మహాలక్ష్మీ నమోస్తుతే..



మహాలక్ష్మి అలంకారం



మహాలక్ష్మీదేవి అలంకరణ



అమ్మవారికి పూజ చేస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని శ్రీమహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముత్యాలంపాడు పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి దేవాలయంలో అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించి ప్రత్యేకపూజలు, కుంకుమార్చనలు చేశారు. ముత్యాలంపాడు గ్రామదేవత గంగానమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారిని శివకామ సుందరి దేవిగా అలంకరించి పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. కె.రామరావు బృందం నాదస్వరం, మంగళవాయిద్యాలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమాలను అభివృద్ధి కమిటీ కార్యదర్శి మందపాటి యుగంధర్ వర్మ పర్యవేక్షించారు.

శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో అమ్మవారిని శ్రీధర్మపరిషత్ మహాసంస్థానమ్ ఆధ్వర్యాన శ్రీగౌరీదేవిగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావటంతో సామూహిక కుంకుమార్చనలు, శ్రీచక్రార్చన, శ్రీలలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మీగణపతి, రుద్ర, శ్రీచక్ర హోమం వేదపండితుల మంత్రోచ్ఛారణలతో జరిగింది. కార్యక్రమాలను పీఠం వ్యవస్థాపకులు అవ్వా హేమసుందర వరప్రసాద్ పర్యవేక్షించారు. డివిజన్ దావు బుచ్చయ్యకాలనీలో అమ్మవారిని శ్రీమహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చనలు పూజలు జరిగాయి. సాయంత్రం జ్యోతుల ఉత్సవం జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు జ్యోతులు చేతబూని జై భవానీ అంటూ నినాదాలు చేస్తూ పురవీధులమీదుగా జ్యోతులతో ఉత్సవం నిర్వహించారు.కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త చింతపల్లి కనకారావు, ఉషాజ్యోతి, ఎం గోపి తదితరులు పర్యవేక్షించారు. బావాజీపేట నాలుగోలైనులో శ్రీదేవీ ధర్మప్రచారపరిషత్ బచ్చుమాధవీమురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు, సుహాసినీలు అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చనలు నిర్వహించారు. రామలింగేశ్వరపేట శ్రీప్రసన్నాంజనేయ స్వామివారి దేవాలయంలో అమ్మవారిని శ్రీమహాలక్ష్మీ దేవిగా అలంకరించి సామూహిక కుంకుమార్చనలు, పూజలు చేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాన్న పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు. మధురానగర్ మెయిన్ రోడ్డులో అమ్మవారిని శ్రీమహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు చేశారు. కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు, శ్రీలలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అలాగే మధురానగర్ నేతాజీ కాలనీ శ్రీ అంకమ్మతల్లి శక్తిపీఠంలో అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకులు అన్నాబత్తుల శరాబందీరావు పర్యవేక్షించారు. జీవీఆర్‌నగర్‌లో శుక్రవారం అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భవానీలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం పారాయణం జరిగింది. కార్యక్రమాలను జీవీఆర్‌నగర్ భక్తబృందం సభ్యులు గద్దే శ్రీను, నూతక్కి శ్రీను పర్యవేక్షించారు.



అన్నమయ్య సంకీర్తనలు గానం చేస్తున్న చిన్నారులు

చల్లపల్లి బంగ్లా సమీపంలో....

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గవర్నర్‌పేట చల్లపల్లి బంగ్లా సమీపంలో వేంచేసి ఉన్న కాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అన్నపూర్ణాదేవిని భక్తులు మహాలక్ష్మీదేవి అవతారంలో పూజించారు. అమ్మవారికి నోట్లతో మాల చేసి అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. వేడుకల్లో ఆలయ ఈవో వై.సీతారామయ్య, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం...

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్):కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆలయంలో కొలువైయున్న అన్నపూర్ణా దేవి మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు అమ్మవారికి కుంకుమర్చన, భోగనీరాజన, మహా మంత్రపుష్ప కై ంకర్యాలు నిర్వహించారు. ఆలయ కార్యదర్శి గంగాధరరావు పర్యవేక్షణలో నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసదం అందజేశారు.

నేత్ర పర్వంగా సాగిన సంప్రదాయ నృత్యాలు

విజయవాడ కల్చరల్: దేవదాయ ధర్మాదాయ శాఖ, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కనకదుర్గానగర్‌లోని కళావేదికపై ప్రదర్శించిన అంశాలు కనువిందు చేశాయి. టి.వెంకటేశ్వరరావు తాళం భజనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భక్తి రంజనిలో భాగంగా ఎస్.వీరలక్ష్మి కల్యాణి, లాస్య ప్రియ, వేమూరి విశ్వనాథ్, పి.సత్యనారాయణ, టి.తులసి భక్తి గీతాలను ఆలపించారు. సప్పా శివకుమార్, చిన్నారి, బి.త్రివేణి, వి.పద్మావతి, రాజమండ్రికి చెందిన రాజేశ్వరి, నెల్లూరుకు చెందిన మనోజ్ఞ, ఆర్.దివ్య, వర్షిణి, ఎం.వర్షిణి, హైదరాబాద్‌కు చెందిన యుక్తారెడ్డిలు చక్కని తల్లికి ఛాంగ్‌భళా, ఆదిగో భద్రాది, బ్రహ్మకడిగిన పదము, పలుకు తేనియతల్లి, జయదేవుని అష్టపది, గరుడగమన తదితర కీర్తనలకు నృత్యాలను అభినయించారు. గంగాధర్, సైదా రామకృష్ణ నిర్వహించారు. కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.

శారదా చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో.....

లబ్బీపేట శారదా చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శారదా దేవిని మహాలక్ష్మిగా అలంకరించి పూజలు నిర్వహించారు. బ్రహోత్సవాల్లో భాగంగా నవకుంభమస్తణం, నిత్యహోమం, పరమాత్మ హోమం చేశారు. చిన్నారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. డాక్టర్ రామ్మోనరావు, మేనేజర్ శర్మ నిర్వహించారు. శివ రామ కృష్ణ క్షేత్రంలో శారదాంబను గరుడ వాహన వైష్ణవిగానూ, బాలా త్రిపురసుందరిని మహాలక్ష్మిగానూ అలంకరించి పూజలు నిర్వహించారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ అందాలి



అమ్మవారికి పూజలు చేస్తున్న మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ అందాలని.. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిలాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త మల్లాది విష్ణు ఆకాంక్షించారు. స్థానిక ముత్యాలంపాడు మారుతి వ్యాయామశాల సమీపంలో గుబేల్ పేట ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని కార్పొరేటర్ శర్వాణిమూర్తితో కలిసి అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన అమ్మవారిని భక్తితో సేవిస్తే సకల కష్టాలు తొలగిపోతాయని చెప్పారు. శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు బుజ్జి తదితరులను అభినందించారు. కలిసి మెలసి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కురిటి శివ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

గౌరీదేవి అలంకారంలో శివకామేశ్వరి అమ్మవారు



శివకామేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న నగర డెప్యూటీ మేయర్ శైలజారెడ్డి

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): 32వ డివిజన్, అయోధ్యనగర్‌లోని శ్రీ శివకామేశ్వరి దేవస్థానంలోని దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయంలో శ్రీ గౌరిదేవి అలంకారంలో శివకామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. నగర డెప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి గౌరిదేవి అలంకారంలోని శివకామేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, పాడిపంటలతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండె సుందరపాల్, సీనియర్ నాయకులు రంగారావు అమ్మవారిని దర్శించుకున్నారు.



దత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో గౌరీదేవిగా



గంగానమ్మ దేవాలయంలో శివకామసుందరిదేవిగా



బావాజీ పేట నాలుగో లైనులో అమ్మవారు



రామలింగేశ్వరస్వామివారి దేవాలయంలో అమ్మవారు



కూచిపూడి నృత్యాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు



దావు బుచ్చయ్యకాలనీలో కరెన్సీ అలంకరణతో



మధురానగర్ మెయిన్ రోడ్డులో అమ్మవారు



అంకమ్మతల్లి శక్తిపీఠంలో అమ్మవారు

చిట్యాల ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్



చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాల వేస్తున్న దేవినేని అవినాష్, మల్లాది విష్ణు తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. విజయవాడ ఏలూరు లాకుల సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చిట్యాల ఐలమ్మ విగ్రహావిష్కరణ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విగ్రహ కమిటీ చైర్మన్ కందకట్ల శ్రీనివాసరావుతో కలిసి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన తొలి ధీర మహిళ ఐలమ్మ అని కొనియాడారు. దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేశారన్నారు. చిట్యాల ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని నేటి పరిస్థితులపై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసేందుకు విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డెప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఎం నాయకులు దోనేపూడి కాశీనాథ్, విగ్రహ కమిటీ ప్రతినిధులు ఊకోటి శేషగిరిరావు, కార్పొరేటర్లు, ఆంధ్రప్రదేశ్ రజక సంఘం ఆహ్వాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

• చిన్నారులపై చిన్నచూపేల ?





సాంస్కృతిక కళావేదిక వద్ద ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించాలి. గతంలో వీరందరికీ మహామండపం లిఫ్ట్ గుండా ప్రవేశం ఉండేది. కానీ ఈ సారి ఈ మార్గం కాకుండా వీరిని ఘాట్‌రోడ్ ద్వారానే కొండపైకి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఆంక్షలతో అవస్థలు ఎదుర్కొన్నారు. కొండపైకి వెళ్లేందుకు ఎటువంటి వాహన సదుపాయం లేకపోవడంతో పాటు అడుగడుగునా పోలీసుల ఆంక్షలతో నరకయాతన అనుభవించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఎంతో మంది చిన్నారి కళాకారులు అమ్మవారి దర్శనం చేసుకోకుండానే నిరాశతో వెనుతిరిగారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

రత్నావళి మృతి సంగీత ప్రపంచానికి తీరనిలోటు

విజయవాడ కల్చరల్: సంగీత విద్వాంసురాలు కేశిరాజు రత్నావళి మృతి సంగీత ప్రపంచానికి తీరనిలోటు తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు అన్నారు. తెలుగు కళావాహిని, సాహితీ సంస్థల ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికమీద శుక్రవారం అంతర్జాతీయ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ మాతృమూర్తి సంగీత విద్వాంసురాలు సాహితీవేత్త కేసిరాజు రత్నావళి సంతాప సభ నిర్వహించారు. చిట్టిబాబు మాట్లాడుతూ సంగీత రంగంలో ఆమె విశేషమైన కృషి చేశారన్నారు. సంగీత విద్వాంసుడు బ్రహ్మానందరావు మాట్లాడుతూ గజల్ శ్రీనివాస్ విజయంలో ఆమె పాత్ర వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో కె.డేవిడ్‌రాజు, బీవీ వీరభద్రరావు, గోళ్ళ నారాయణరావు, పరుచూరి విజయలక్ష్మి,బోడి ఆంజనేయరాజు సంతాప సభలో పాల్గొన్ని నివాళి సమర్పించారు.



రత్నావళి సంతాప సభలో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు

• అంగరంగ వైభవంగా దసరా మహోత్సవాలు



నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారిణి



కోలాటం ప్రదర్శిస్తున్న చిన్నారులు



క్యూలైన్‌లో భక్తుల రద్దీ (ఇన్‌సెట్) అమ్మవారి ఊరేగింపు



ఘాట్ వద్ద భక్తులు



హోమం నిర్వహిస్తున్న అర్చకులు



కుంకుమ పూజలో దంపతులు

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేలాది మంది భక్తులు రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అర్చకులు నిర్వహిస్తున్న కుంకుమ పూజల్లో దంపతులు పాల్గొంటున్నారు. కళాకారులు ప్రదర్శిస్తున్న నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు కనులపండువగా సాగింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ